నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బంజారాహిల్స్,డిసెంబర్ 23: విద్యుత్ కేబుళ్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల కత్తిరింపు, ఇతర పనుల సందర్భంగా బంజారాహిల్స్ సబ్ డివిజన్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టీజీఎస్పీడీసీఎల్ బంజారాహిల్స్ ఏడీఈ గోపి ఒక ప్రకటనలో తెలిపారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3లోని ముఫకంజా సబ్ స్టేషన్ పరిధిలోని బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3, ఎమ్మెల్యే దానం నివాసం లేన్, రోడ్డు నంబర్ 14లోని ఎమ్మెల్సీ కవిత నివాసం తదితర ప్రాంతాల్లో , రోడ్డు నంబర్ 2 సబ్ స్టేషన్ పరిధిలోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 7, రోడ్డు నంబర్ 14, యానిమల్ కేర్ క్లినిక్, రోడ్డు నంబర్ 4లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట దాకా కరెంట్ సరఫరా ఉండదు. ఎల్లారెడ్డిగూడ సబ్ స్టేషన్ పరిధిలోని ఇంజినీర్స్ కాలనీ, ఆర్బీఐ క్వార్టర్స్, కేకే టవర్స్, హనుమాన్ టెంపుల్. బ్యాంక్ ఆఫ్ బరోడా, పోలీస్ అవుట్ పోస్ట్ , రేఖా జనరల్ స్టోర్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5వరకు కరెంట్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

రేపు జీటీఎస్ దేవాలయ రథోత్సవం

వెంగళరావునగర్, డిసెంబర్ 23:అత్యంత వైభవోపేతంగా కనుల పండువగా వెంగళరావునగర్ డివిజన్.. జీటీఎస్ కాలనీలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి శ్రీవీరాంజనేయ భవానీ శంకర అయ్యప్ప సహిత షిర్డీసాయి బాబా దేవాలయ రథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి గుమ్మడిదళ్ల సుధాకర్ తెలిపారు. ఈనెల 26న జరుగునున్న రథోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ఈ నెల 25 బుధవారం ఐదు గంటలకు లక్ష్మీ గణపతి హోమం, 7 గంటలకు సర్వాభిషేకం, ఉదయం 9 గంటలకు భజన కార్యక్రమం, మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని.. అయ్యప్ప మండల పూజా మహోత్సవాలు నిర్వహించనున్నామన్నారు.

26న పోలంపల్లిలో.. కేవల్ కిషన్ వర్ధంతి

హిమాయత్‌నగర్,డిసెంబర్ 23: తెలంగాణ పోరాట యోధుడు కేవల్ కిషన్ ముదిరాజ్ 64వ వర్ధంతి సందర్భంగా ఈనెల 26న మెదక్‌జిల్లా, చేగుంట మండలం, పోలంపల్లి గ్రామంలో జరిగే జాతరకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు.కేవల్ కిషన్ విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల్లో పాల్గొని పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తూ భూస్వాములకు వ్యతిరేకంగా మహోన్నతమైన ఉద్యమాలు చేసి ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేశారు.

జేఎన్ఎన్‌యూఆర్ఎంలో సమస్యల తాండవం

సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

బండ్లగూడ, డిసెంబర్ 23 : జేఎన్ఎన్‌యూఆర్ఎంలో నివాసం ఉంటున్న ప్రజల సమస్యలను పరిష్కరించాలని బండ్లగూడ జాగీర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు పేర్కొన్నారు.బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జేఎన్ఎన్‌యూఆర్ఎంలో నివాసం ఉండే ప్రజల విజ్ఞప్తి మేరకు సోమవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు నాగరాజుకు ఇండ్ల పరిస్థితిని వివరించడంతో పాటు ప్రత్యక్షంగా చూపించారు. పెచ్చులుడిన శ్లాబ్‌లు,నీటి ఇబ్బందులు,కరెంట్ వంటి అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు వారు వివరించారు.అనంతరం నాగరాజు మాట్లాడుతూ జేఎన్ఎన్‌యూఆర్ఎంలో నివాసం ఉంటున్న ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు.సంబంధిత అధికారులు వెంటనే ఈ ఇండ్లకు మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

జేఎన్ఎన్‌యూఆర్ఎం నివాసితులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు రావులకోళ్ల నాగరాజు తదితరులు

శ్రీతేజ్‌ను పరామర్శించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో గాయపడి కిమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సోమవారం పరామర్శించారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించి శ్రీతేజ్ త్వరగా కోలుకునే విధంగా చికిత్స అందించాలని ఆమె వైద్యులను కోరారు. – సిటీబ్యూరో, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ)

8వ వేతన సంఘాన్ని నియమించాలి

నారాయణగూడలోని కేశవ మెమోరియల్‌లో భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నేతలు

హిమాయత్‌నగర్, డిసెంబర్ 23: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ వేతన సంఘాన్ని నియమించాలని భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జాతీయ నేతలు అనంత పాల్, కాళీముత్తు, గ్రామీణ బ్యాంకు కర్మచారి సంఘ్ నేత చంద్రశేఖర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అనుబంధ సంఘాల నాల్గవ రాష్ట్ర మహాసభలు సోమవారం నారాయణగూడలోని కేశవ మెమోరియల్ ఆడిటోరియంలో జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోస్టల్ ఉద్యోగులను టార్గెట్లతో అధికారులు వేధింపులకు గురి చేయడం తగదన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. భారతీయ మజ్దూర్ సంఘ కార్యదర్శి శ్రీరామ్ మోహన్, గ్రూప్‌సీ రాష్ట్ర కార్యదర్శి పి.లక్ష్మీనారాయణ, పోస్ట్‌మ్యాన్ ఎంటీఎస్ రాష్ట్ర కార్యదర్శి షేక్ లాల్మియ,భారతీయ గ్రామం డాక్ కర్మ చారి సంఘ్ రాష్ట్ర కార్యదర్శి వినయ్ సుధీర్, సూపర్‌వైజర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావులను ఎన్నుకునారు.

రోడ్లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు

మణికొండ, డిసెంబర్ 23: రోడ్లను ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. సోమవారం ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మారుతీనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకొని సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ మారుతీనగర్‌లో రోడ్డు నంబర్ 2లో పాలకడ స్కూల్ కాంపౌండ్ వాల్ వరకు రోడ్డు ఉండాలన్నారు. కానీ కొందరు స్వార్థపరుల కారణంగా రోడ్డు ఆక్రమణకు గురైందన్నారు. రోడ్ నెంబర్ 3, 5లలో ఎలక్ట్రికల్ పోల్స్ ఆక్రమణకు గురైనట్లు గుర్తించామన్నారు. అలాగే పార్కు స్థలం 1100 గజాలకు గాను 600 గజాలే మిగిలిందన్నారు. ఈ సమస్యలపై అధికారులు చర్యలు తీసుకోని రోడ్ల ఆక్రమణ, పార్కు స్థలాలను కాపాడాలన్నారు.

ఈ కార్యక్రమంలో కంబగళ్ల ధనరాజ్, గుట్టమీద రాఘవేంద్ర, రూపారెడ్డి, లక్ష్మయ్య, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి, మాల్యాద్రినాయుడు, సుమన్, సుమ, నలిని, అనూష, ప్రదీప్, సంగం శ్రీనివాస్, జయరాం, తిరుపతి తదితరులున్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పలు చర్చిలలో సోమవారం సాయంత్రం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోనే అతిపెద్ద చర్చిలలో ఒకటైన బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని షరోన్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ వేడుకలకు మాజీ మంత్రి చంద్రశేఖర్,ప్రమీల,లక్ష్మి, నీలిమ, జయ పాస్టర్ తదితరులు పాల్గొన్నారు. – బంజారాహిల్స్,డిసెంబర్ 23:

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తాం

స్కూల్ అభివృద్ధి కోసం ప్రైవేట్ సంస్థలు ముందుకు వచ్చేందుకు అంగీకరించిన పత్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23: కొంపల్లి ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న అంతర్గత సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హామీ ఇచ్చారు. సోమవారం స్థానిక చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్‌తో పాటు కమిషనర్ శ్రీహరి, కౌన్సిలర్లతో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వాటర్ ట్యాంకుల నిర్మాణాలను కూల్చివేతలపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో నిరుపయోగంగా ఉన్న వాటర్‌ట్యాంకుల స్థలంలో నూతనంగా ఆటస్థలంతో పాటు ఇతర మౌలిక వసతుల నిర్మాణం కోసం కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలు ముందుకు వచ్చాయని, దీని కోసం నిరూపయోగంగా వాటర్‌ట్యాంకులను తొలగించాల్సి వచ్చిందని స్కూల్ అధ్యాపకులు ఎమ్మెల్యేకు వివరణ ఇచ్చారు. దీంతో విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్ని రాజకీయాలు చేసిన సహించేది లేదని, వారికి మౌలిక వసతులు కల్పించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్

వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి చిన్నారులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. –బంజారాహిల్స్,డిసెంబర్ 23:

అభినందనలు: రాజేంద్రనగర్ మండల స్థాయిలో ఇటీవల నిర్వహించిన సీఎం కప్ పోటీలో వివిధ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొని బహుమతులను సాధించారు.వారిని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్,శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్‌నాయక్,సుదర్శన్ తదితరులు వారిని అభినందించారు.– బండ్లగూడ,డిసెంబర్ 23

రాయన్నగూడలో చర్చి కూల్చివేత

రాయన్నగూడలో చర్చిని కూల్చివేస్తున్న రెవెన్యూ సిబ్బంది

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 23 :మండలంలోని రాయన్నగూడ గ్రామంలో ఉన్న చర్చిని రెవెన్యూ సిబ్బంది కూల్చివేసిన్నట్లు అధికారులు తెలిపారు. సోమవారం శంషాబాద్ మండలంలోని రాయన్నగూడ గ్రా మంలోని చర్చి ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేశారని కొంతమంది గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతోనే కూల్చివేసిన్నట్లు అధికారులు తెలిపారు. దీంతో చర్చికి సంబంధిన వారు మాట్లాడుతూ తమకు 2011లో అప్పటి సర్పంచ్ సావిత్రి అనుమతి ఇవ్వడంతో పాటు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.తమకు చర్చి నిర్మాణం చేయడానికి అప్పటి గ్రామ పంచాయతీ అనుమతితోనే నిర్మాణం చేశామని అప్పటి నుంచి ప్రత్యేకప్రార్థనలు చేస్తున్నట్లు చెప్పారు. తాజాగా గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు తప్పుడు ఫిర్యాదులు చేసి కూల్చివేయించడానికి యత్నించారన్నారు. ఈ విషయంపై తహసీల్దార్ రవీందర్ దత్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు.

ప్రజావాణికి మూడు ఫిర్యాదులు

బండ్లగూడ,డిసెంబర్ 23 : రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మూడు ఫిర్యాదులు వచ్చినట్లు ఉప కమిషనర్ రవికుమార్ తెలిపారు. టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్,అసెస్‌మెంట్ విభాగాలకు సంబంధించినవని తెలిపారు. ఫిర్యాదులను ఆయ విభాగాలకు అందజేసి వెంటనే పరిష్కరించవల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

ఆర్థిక సాయం అందజేత

శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు ఆర్థిక సాయం అందజేస్తున్న మడిపడిగె రాజు

హిమాయత్‌నగర్,డిసెంబర్ 23: చిక్కడపల్లిలోని సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ కుటుంబానికి వైశ్య సమాజం అండగా ఉంటుందని వీబీజీ ఫౌండర్ మడిపడిగె రాజు తెలిపారు. సోమవారం బాలుడు శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌ను కలిసి ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధులు బండారు సుబ్బారావు,కాశీ,ఇమ్మడి రమేష్, రామ సత్య నారాయణ,ఆలపాటి శ్రీకర్, చికోటి దయాకర్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

తొండుపల్లిలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 23 : తొండుపల్లిలో తెలంగాణ జూనియర్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వాహకులు పారేపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్‌గౌడ్‌లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి ఉన్న యువకులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు.తెలంగాణలోని ఆర్మూర్, తాండూర్, మహబూబ్‌నగర్, నిర్మల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కు చెందిన జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే టోర్నమెంట్‌కు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. టోర్నమెంట్‌కు సహకరించిన వేణుమాధవరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్,పరమేష్‌గౌడ్, కుమార్‌లతో పాటు దొడ్డ పెంట య్య,కొండ దర్శన్, అశోక్, విశ్వనాథం, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

పోస్టుల భర్తీకోసం ఒత్తిడి తీసుకొస్తం

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 23: తెలంగాణ డిగ్రీ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీటీఏ) ఎన్నికల్లో డాక్టర్ ఇ.బ్రిజేశ్ ప్యానల్ ఘన విజయం సాధించింది. ఓయూ ఫ్యాకల్టీ క్లబ్‌లో నిర్వహించిన ఎన్నికల్లో డాక్టర్ ఇ.బ్రిజేశ్ ప్రధాన కార్యదర్శిగా రెండోసారి విజయం సాధించారు. అధ్యక్షుడిగా డాక్టర్ బి.శ్రీనివాస్‌గౌడ్, చైర్మన్‌గా డాక్టర్ సౌందర్య జోసెఫ్, మహిళా కార్యదర్శిగా డాక్టర్ ఎం.భవాని, అకాడమిక్ కార్యదర్శిగా డాక్టర్ గోపాల సుదర్శనం, ఆర్థిక కార్యదర్శిగా డాక్టర్ గంగాధర్, ఉపాధ్యక్షులుగా మల్టీజోన్ 1 నుంచి డాక్టర్ ఆడెపు రమేశ్, మల్టీజోన్ 2 నుంచి డాక్టర్ జీఎన్ జగన్, కార్యదర్శిగా మల్టీజోన్ 1 నుంచి డాక్టర్ ఎస్.హరీశ్‌కుమార్, మల్టీజోన్ 2 నుంచి డాక్టర్ ఎం. రామాచారి, ఓయూ కార్యదర్శిగా డాక్టర్ రాకేశ్ భవాని, కేయూ కార్యదర్శిగా డాక్టర్ సమ్మయ్య, మహాత్మాగాంధీ వర్సిటీ కార్యదర్శిగా డాక్టర్ యాదయ్య, పాలమూరు యూనివర్సిటీ కార్యదర్శిగా డాక్టర్ పి. రాములు, శాతవాహన వర్సిటీ కార్యదర్శిగా డాక్టర్ రాజేశ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రిజేశ్ మాట్లాడుతూ డిగ్రీ లెక్చరర్ల సమస్యలపై పోరాడుతామన్నారు. ఉన్నత విద్యాశాఖలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేసేందుకు ప్రభు త్వం ఒత్తిడి తీసుకువస్తామని చెప్పా రు.

యూనివర్సిటీలో విప్లవాత్మక మార్పులు

రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ కళాధర్‌బాబు

వ్యవసాయ యూనివర్సిటీ, డిసెంబర్ 23 : రాష్ట్ర ఏర్పాటు అనంతరం కొండాలక్ష్మణ్ ఉద్యాన యూనివర్సిటీ ఏర్పడి నేటికీ పదేళ్లు పూర్తి అయిన సందర్భంగా రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ కళాధర్ బాబు ఆధ్వర్యంలో సోమవారం కొండాలక్ష్మణ్ బాపు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ ,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తొలి, మలి విడత ఉద్యమంలో పాల్గొన్నారని ఆయన గుర్తు చేశారు. 2014 జూన్ 14న రాష్ట్ర ఏర్పాటు అనంతరం అదే ఏడాది డిసెంబర్ 23న ఉద్యాన విశ్వవిద్యాలయం ఏర్పడిందన్నారు.ఈ పదేళ కాలంలో విద్య,విస్తరణ,పరిశోధన రంగాల్లో ఉద్యాన యూనివర్సిటీలోవిప్లవాత్మక మార్పులు సంభవించాయన్నారు. కార్యక్రమంలో నాగహర్షిత, సంతోషిని, అశ్విని కుమార్,శ్రీనివాస్, నిరోష, మమత, వెంకట్‌స్వామి,శ్రీరాములు , విద్యార్థులు పాల్గొన్నారు.

కొండాలక్ష్మణ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కళాధర్‌బాబు తదితరులు

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి

ఖైరతాబాద్, డిసెంబర్ 23 : ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణ ఉద్యమంలో మందకృష్ణ మాదిగ విద్యార్థి, యువతను విస్మరించారన్నారు. మాదిగలను బీజేపీ వైపు తిప్పే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వర్గీకరణ ఫలాలు విద్యార్థి, యువతకు అందాలన్న ఉద్దేశంతో వచ్చే ఏడాది ఫిబ్రవరి 2న మాదిగ, ప్రజా అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో 'మాదిగ విద్యార్థి యువ గర్జన' సభను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సభకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం, బీఎస్ఎఫ్ నాయకులు బోరెల్లి సురేశ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పాత నేరస్తుడు అరెస్ట్..రిమాండ్

హిమాయత్‌నగర్, డిసెంబర్ 23: మద్యానికి బానిసై దొంగతనాలకు పాల్పడుతున్న ఓ పాత నేరస్తుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన నారాయణగూడ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది.డీఎస్సై వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం విఠల్‌వాడిలో నివాసం ఉండే దత్తు కుమార్(25) ఓ ప్రైవేట్ హాస్టల్‌లో వంటపని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.మద్యానికి అలవాటు పడగా అతడికి వచ్చే జీతం సరిపోకపోవడం లేదు. దీంతో వక్రమార్గాన్ని ఎంచుకుని దొంగతనాలు చేయడం మొదలు పెట్టాడు.గతంలో పలు కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చినా అతడి బుద్ధి మార లేదు.ఈ నెల 20న విఠల్ వాడిలోని వార్టు కార్యాలయంలో ఉన్న బోరు మోటర్‌ను చోరీ చేసి తప్పించుకుని తిరుగుతున్నాడు. జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైం పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ పుటేజీల ఆధారంగా దత్తు కుమార్‌ను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు.దీంతో అతడి వద్ద నుంచి బోరు మోటర్‌ను స్వాధీనం చేసుకుని సోమవారం రిమాండ్‌కు తరలించారు.డీఎస్సై వెంకటేశ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

కోత్వాల్‌గూడ గ్రామానికి వెళ్లే రోడ్లలో గుంతలు పడిన బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 23: గుంతలుగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోత్వాల్‌గూడ గ్రామస్తులు సోమవారం ఆందోళన చేపటారు. శంషాబాద్ మున్సిపాలిటీలి పరిధిలోని ఔటర్‌రింగ్ రోడ్డు చెన్నమ్మ హోటల్ గ్రామం నుంచి కోత్వాల్‌గూడ గ్రామానికి ఉన్న బీటీ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారింది. దీంతో కోత్వాల్‌గూడ గ్రామానికి రోడ్డు వేయకుండా కొంతమంది వ్యక్తుల ఫాంహౌజ్‌లకు మాత్రమే రోడ్డు వేసుకుంటున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు. డాంబర్ ప్లాట్లు, క్రషర్ మిషన్లకు చెందిన భారీ వాహనాల రాకపోకలతోనే రోడ్డు గుంతలుగా మారిందని వారు వివరించారు.నిత్యం వేల సంఖ్యలో భారీ వాహనాల రోడ్డుపై నుంచి వెళ్తున్నా ఎవ్వరు పట్టించుకోవడంలేదని తెలిపారు. సంబంధిత అధికారులు చొరవతీసుకొని బీటీరోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరారు.గ్రామస్తులు రాజిరెడ్డి, నార్సింగ్ రావు,గుంటిచరణ్, నరేందర్,యాదయ్య, పాల్గొన్నారు.

DRAFT PUBLIC NOTICE

Under the instructions of my client **M/s. Writer Business Services Private Limited, having its office at Survey No. 29, Ghansimiyaguda, Shamshabad, R.R. Dist,** this public notice is being issued in general are hereby informed that my client lost the original Registered Sale Deed No. 2369/2023, & Regd., MOTD No. 2613/2023, documents from there custody pertaining to Sri. Ritesh Kumar Nebhani and Smt. Puja Nebhani, with respect to All that the Flat No. 502, on Fifth Floor, on 3-7-404/PSC/502, (PTI No. 1110341696) with built up area 1500 Sft., (including common areas & one car parking), together with undivided share of land 35 Sq. Yards., (out of total land area 375 Sq. Yards..) in the building complex known as "PADMA SARASWATHI CLASSIC", on Plot No. 66, in Survey No. 140/Part, Bounded by: North: Open to Sky, South: Open to Sky, East: Open to Sky , West: Corridor & Staircase, situated at "SREE VENKATA SAI COLONY" Hyderguda Village, GHMC, Rajendranagar Circle, Ranga Reddy District., Any Person/ institution/ authority having custody of the above said original link sale deed, may have produce/ give with relevant documents within 15 days hereof, the under signed and my client request not to misuse/transact with the above stated documents from any persons/ institution and etc. Hence, this public Notice for lost of above stated documents.

Sd/- **ARUN & ASSOCIATES**
Advocates
Room No. 6, 4th Floor, Srinath Commercial Complex, S.D. Road, Patny Center, Secunderabad-03. **Phone: 8008059359**